క్లుప్తంగా

రేషన్ డీలర్లతో సమావేశం

తిమ్మాజిపేట: మండల కేంద్రలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం రేషన్ డీలర్లతో తహసీల్దార్ రామకృష్ణయ్య సమావేశం ఏర్పాటు చేశారు. మూడు నెలలకు సంబంధించిన బియ్యాన్ని పంపిణీ చేయాలని తహసీల్దార్ సూచించారు. డీటీ జ్యోతి, డీలర్ల సంఘం అధ్యక్షుడు జంపాల్, డీలర్లు వెంకటస్వామి, రాందేవ్, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

విత్తనాల పంపిణీ

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వరి, జొన్న, పత్తి పంటలకు సంబంధించిన మినికిట్లను ఎమ్మెల్యే వంశీకృష్ణ అందజేశారు. అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రొఫెసర్ భానుశ్రీ, ఎంపీడీఓ మోహన్‌లాల్, ఏఓ రమేష్, నాయకులు అనంతరెడ్డి, నర్సింహరెడ్డి, నర్సింహరావు, లక్ష్మీనారాయణ, నారాయణ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

వర్షాలకు కూలిన మట్టి ఇల్లు

పెంట్లవెల్లి: మండలంలోని గోపులాపురం గ్రామానికి చెందిన మేకల శివకుమార్ సంబంధించిన ఇల్లు సోమవారం కూలింది. సమయానికి ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణహాని తప్పింది. ఇంట్లో ఉన్న వంట సామాగ్రి, బీరువా, సిలిండర్ ధ్వంసం అయ్యాయి. దాదాపు రూ.లక్ష వరకు ఆస్తినష్టం జరిగిందని బాధితుడు తెలిపాడు.

మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన నాయకులు

అచ్చంపేట రూరల్: మాజీ మంత్రి హరీశ్‌రావును సోమవారం హైదరాబాద్‌లోని కోకాపేట్‌లో బీఆర్ఎస్ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాంబాబునాయక్, అచ్చంపేట మున్సిపల్ కౌన్సిలర్లు అంతటి శివ, రమేష్‌రావులు కలిశారు. ప్రజా సమస్యలపై స్పందిస్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అక్రమ అరెస్టులు, నిర్బంధిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అచ్చంపేట ప్రాంత పరిస్థితులను మాజీ మంత్రికి వివరించారు. మంగళవారం హరీష్‌రావు జన్మదినం సందర్భంగా ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వంశీనాయక్, సుల్తాన్, రాజేష్, ఖలీల్, చోటు పాల్గొన్నారు

డ్రెయినేజీ ఏర్పాటు చేయాలి

చారకొండ: మండల కేంద్రం నుంచి నిర్మిస్తున్న బైపాస్ రహదారికి ఇరువైపులా డ్రెయినేజీ కాల్వలు, విద్యుత్ బల్బులు ఏర్పాటు చేయాలని సోమవారం ఎన్‌హెచ్ ఏఈ కరుణాకర్‌కు మాజీ జెడ్పీటీసీ గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్ వినతిపత్రం అందజేశారు. మాజీ ఎంపీటీసీ నర్సింహ రెడ్డి, నాయకులు కుకుడాల శ్రీను, నర్సింహ చారి, బోడ్డు దశరథం, వెంకటయ్య గౌడ్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

కోడేరు: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన పిట్టల మురళి మృతి చెందడంతో సోమవారం బాధిత కుటుంబాన్ని మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌రావు పరామర్శించాడు. అనంతరం రూ.20వేల ఆర్థికసాయం అందజేశాడు.

రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

పెద్దకొత్తపల్లి: రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. వెన్నచర్లలో సోమవారం మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో నర్సింహ, రాముడు, మల్లేష్ పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంలకు అవగాహన



పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో సోమవారం సీజనల్ వ్యాధులపై ఏఎన్‌ఎంలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

ప్రోత్సాహకంగా నగదు బహుమతి

మన్ననూర్: స్థానిక చింతలచెరువు సమీపంలోని క్రికెట్ మైదానంలో 10 రోజుల కిందట నిర్వహించిన ఎంపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన క్రికెట్ టీమ్ సభ్యులకు సోమవారం స్థానిక ఓంచౌరస్తాలో విస్లావత్ రాజారాం నాయక్ రూ.20 నగదు బహుమతి అందజేశారు. మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఎంఏ రహీం, పిట్టల సురేష్, టీచర్ లాల్‌సింగ్ నగదు అందజేసి క్రీడాకారులను ప్రోత్సహించారు.



ఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



నాగర్‌కర్నూల్ క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి



అచ్చంపేటలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అంబరాన్నంటిన సంబురాలు

• ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం • ఊరూరా జాతీయ జెండావిష్కరణ

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగుర వేశారు. మహాత్మాగాంధీ, అంబేడ్కర్, ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. రాష్ట్ర సాధనలో అమరులైన వారికి నివాళులర్పించారు. తెలంగాణ విశిష్టతను వివరించారు. కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ జాతీయజెండాను ఆవిష్కరించి వందనం చేశారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ తోపాటు బిజినేపల్లి, తెలకపల్లి, తాడూరు, తిమ్మాజిపేట, కొల్లాపూర్, కోడేరు, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి, కల్వకుర్తి, వెల్దండ, వంగూరు, చారగొండ, ఊర్కొండ, అచ్చంపేట, ఉప్పునుంతల, మన్ననూరు, బల్మూరు, దోమలపెంట, లింగాలలో సంబురాలు అంబరాన్నంటాయి.



పెద్దకొత్తపల్లిలో..



నాగర్‌కర్నూల్‌లో జాతీయజెండాకు వందనం సమర్పిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్



ఈగలపెంటలో..



నాగర్‌కర్నూల్ బీజేపీ కార్యాలయంలో..



ఉప్పునుంతల ఎంపీడీఓ కార్యాలయంలో..



నాగర్‌కర్నూల్‌లో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



కల్వకుర్తిలో..



వెల్దండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట జెండా వందనం చేస్తున్న అధికారులు, నాయకులు



లింగాలలో..



మన్ననూరులో..



తాడూరులో..

రైతుల సంక్షేమానికి పెద్దపీట

వెల్దండ: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూపతిరెడ్డి, సంజీవ్‌కుమార్, మట్ట వెంకటయ్యగౌడు, మోతిలాల్‌నాయక్, పర్వత్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రషీద్, కృష్ణముదిరాజ్, ఎర్రశ్రీనుముదిరాజ్, పుల్లయ్య, నారాయణ, హరికిషన్, శేఖర్, శ్రీనివాస్‌యాదవ్, శ్రీనునాయక్, భరత్‌గౌడు, తహసీల్దార్ కార్తీక్‌కుమార్, ఏఈఓలు సురేష్‌గౌడు, గణేష్ తదితరులు ఉన్నారు.



సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

సింగిల్ విండో డైరెక్టర్‌పై దాడి

బిజినేపల్లి: సింగిల్ విండో డైరెక్టర్‌పై వెల్గొండ గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు దాడి చేసిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వెల్గొండ గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ నాగోలు రాంరెడ్డి, అతని భార్యపై అదే గ్రామానికి చెందిన గోవర్ధన్‌రెడ్డి, అతని చిన్న కుమారుడు డైరెక్టర్ ఇంట్లోకి వెళ్లి దాడికి పాల్పడ్డారు. బాధితులు బిజినేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ శ్రీనివాసులు వివరణ కోరగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

లింగాల: వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కబడ్డీ శిక్షణ శిబిరాన్ని సోమవారం ఎంఈఓ సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. చదువుతో పాటు క్రీడలలో రాణించుటకు ఇలాంటి శిబిరాలు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో కోచ్‌లు అబ్దుల్లా, నవీన్, హరీష్, పీడీ వసంతకుమార్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మేకలు చోరీ: కేసు నమోదు

ఊర్కొండ: మేకలు చోరీ అయిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ కృష్ణదేవ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రామరెడ్డిపల్లికి చెందిన మొక్కండ అనంతరాములుకు సంబంధించిన మేకలను ఇంటి ఆవరణలో ఉంచాడు. ఉదయం లేచిచూసే సరికి మేకలు కన్పించకపోవడంతో చోరీకి గురైనట్లు భావించి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపాడు.

విద్యుదాఘాతంతో గేదెలు మృతి

నాగర్‌కర్నూల్ క్రైం: విద్యుదాఘాతంతో గేదెలు మృతిచెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం శ్రీపురం గ్రామానికి చెందిన రైతు రాములుకి సంబంధించిన 4 గేదెలు పొలంలో మేతమేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి. మృతిచెందిన గేదెల విలువ రూ.3లక్షలు ఉంటుందని బాధితుడు తెలిపాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో ఒకరికి జైలుశిక్ష

కల్వకుర్తి టౌన్: డ్రంకెన్‌డ్రైవ్‌లో ఒకరికి జైలు శిక్షతో పాటుగా, జరిమానాను జడ్జి విధించనట్లుగా ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. పట్టణంలోని పలు కూడళ్లలో ఆదివారం వాహనాల తనిఖీలు నిర్వహించగా నల్లగొండ జిల్లా హాజారీగూడకు చెందిన లారీ డ్రైవర్ షేక్‌గౌస్ మద్యం తాగి పట్టుబడ్డాడు. కల్వకుర్తి జూనియర్ సివిల్ కోర్టులో హాజరపర్చగా జడ్జి కావ్య నిందితుడికి రెండు రోజుల జైలుశిక్షతో పాటుగా, రూ.100 జరిమానాను విధించారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

కల్వకుర్తి రూరల్: మండలంలోని జంగారెడ్డిపల్లిలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ నెల 5వ తేదీ వరకు ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు పూజలలో గ్రామపెద్దలు లింగారెడ్డి, అల్వాల్ రెడ్డి, తిరుపతయ్య యాదవ్, బన్నె శ్రీధర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

తిమ్మాజిపేట: మండలంలోని ఆవంచ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ కార్యకర్త నిస్సార్ తండ్రి మహ్మద్ అబ్దుల్ ఖయ్యూం వారం రోజుల మృతిచెందాడు. సోమవారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, మాజీ సర్పంచులు వేణుగోపాల్‌గౌడ్, అజయ్, సీనియర్ నాయకులు మోహనాచారి, ఊశన్న, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ

నాగర్‌కర్నూల్ రూరల్: జిల్లా కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ వర్కర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ జిల్లా అనుబంధ మహాసభలు ఏర్పాటు చేశారు. సోమవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా శ్రీనివాసులు, కోశాధికారిగా నాగనులు గ్రామానికి చెందిన శ్రీనివాసులు, మరో 10 మందిని ఎన్నుకున్నారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి పోదిల రామయ్య, మాజీ అధ్యక్షుడు రాముడు, గట్టు శ్రీను, బాలస్వామి, బంగారయ్య, వెంకటస్వామి, అంజనేయులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజలు

తిమ్మాజిపేట: మండలంలోని మరికల్‌లో ఇటీవల నూతనంగా నిర్మించిన ఆలయంలో సోమవారం ఎల్లమ్మ దేవతకు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంకట్రామ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్యగౌడ్, నాయకులు శ్రీనివాస్‌బహదూర్, లక్ష్మీనారాయణ, దానం బాల్‌రాజ్, భాస్కర్‌రెడ్డి, దేవస్వామి, రాజు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

లింగాల: నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఏఓ జి.అనిల్, ఎస్ఐ వెంకటేశ్వర్‌గౌడ్ హెచ్చరించారు. సోమవారం పోలీసులు, వ్యవసాయ శాఖ వారు సంయుక్తంగా మండల కేంద్రంలోని పలు ఫెర్టిలైజర్స్, విత్తన విక్రయషాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా షాపులలో ఉన్న ఎరువులు, విత్తనాల నిల్వలను, రికార్డులను పరిశీలించారు. లైసెన్సు కలిగి ఉన్న వారు మాత్రమే విక్రయాలు జరపాలని, సూచించారు. ప్రతి షాపు దగ్గర రేట్లు, నిల్వలను సూచించే బోర్డులను తప్పనిసరిగ్గా ఏర్పాటు చేయాలని ఎస్ఐ, ఏఓ డీలర్లను ఆదేశించారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఎస్ఐ, ఏఓ

తైక్వాండో పోటీలకు విద్యార్థుల ఎంపిక



కొల్లాపూర్: జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు కొల్లాపూర్‌కు చెందిన విద్యార్థులు ఎంపికై నట్లు తైక్వాండో కోచ్ రాజుయాదవ్ వెల్లడించారు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో జి.గౌతమ్‌కుమార్ గోల్డ్‌మెడల్, జి.అమృత సిల్వర్ మెడల్, జి.గౌతమి, జె.తరుణ్ లు బ్రాంజ్ మెడల్స్ సాధించారని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 23 నుంచి 25 వరకు ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

కల్వకుర్తి రూరల్: భూభారతి చట్టంలో భాగంగా వ్యవసాయ భూములలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఇబ్రహీం సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు రెండు గ్రామాలలో రెండు బృందాలు పాల్గొంటాయని తెలిపారు. 3న కురుమిద్ద, ఎల్లికల్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తునట్లు వివరించారు. 13న పట్టణంలోని రైతు వేదిక వద్ద, చివరిరోజు 16న గుండూరులో సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కోడేరు: మండలంలో ఆయా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ విజయ్ కుమార్ సోమవారం తెలిపారు. 3న బావాయిపల్లి, నర్సాయిపల్లి, 4న తీగలపల్లి, బాడిగదిన్నె, 5న జనుంపల్లి, ఎత్తం, 6న ఖానాపూర్, నాగులపల్లి, 9న కొండ్రావుపల్లి, మైలారం, 10న పస్పుల, రాజాపూర్, 11న కోడేరు గ్రామాల్లోని గ్రామపంచాయతీల వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహించనట్లు ఆయన పేర్కొన్నారు.

నలుగురికి రిమాండ్

లింగాల: మండలంలోని నల్లమల ప్రాంతంలో గత నెలలో అక్రమంగా ఉడుములను వేటాడిన సంఘటనలో అదుపులోకి తీసుకున్న పద్మన్నపల్లికి చెందిన నలుగురు వ్యక్తులను సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎఫ్ఆర్వో ఈశ్వర్ తెలిపారు. వేటగాళ్లు మూడు ఉడుములను చంపగా మరో 6 ఉడుములు స్వాధీన పర్చుకున్నట్లు పేర్కొన్నారు. కాత్రాజు రాజు, కాత్రాజు నిరంజన్, రాయబాలయ్య, బల్మూరి లింగస్వామిలను అచ్చంపేట కోర్టులో హాజరు పర్చగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధించడంలో మహబూబ్‌నగర్ జైలుకు తరలించినట్లు ఎఫ్ఆర్వో తెలిపారు.

ముగిసిన సమ్మర్ క్యాంపు

కొల్లాపూర్: పట్టణంలోని మినీస్టేడియంలో రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపు సోమవారంతో ముగిసింది. పేరిణి, జానపద నృత్యాలు, సంగీతం, చిత్రలేఖనం విభాగాల్లో శిక్షణ పొందిన 300 మందికి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి అరుణ్ మెమెంటోలు, శిక్షణ గుర్తింపు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్ అందజేత

కందనూలు: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు యాజమాన్యం సమకూర్చిన ల్యాప్‌టాప్‌లను, నగదును సోమవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అందజేశారు. పాఠశాల ఫౌండర్ సి భాస్కరరావు చంద్రకళ, జన చైతన్య సొసైటీ చైర్మన్ సయ్యద్ రఫీయోద్దీన్ ప్రధానోపాధ్యాయులు కవిత, హజీరా, యాజమాన్యం సయ్యద్ ఫసియోద్దీన్, వెంకటేశ్వర్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి వీల్‌చైర్..

తిమ్మాజిపేట: మండలంలోని పుల్లగిరి గ్రామ పంచాయతీ పరిధి బోరుగడ్డ తండాకు చెందిన దివ్యాంగురాలు ముడావత్ నీలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో సోమవారం ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి సతీమణి సరితా వీల్ చైర్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.